# విలువలు

ఉండీ వుడిగీ ఆకాశంలో ఓ చిన్న మబ్బుతునక స్థావరం ఏర్ప రచు కొంటున్నది. ఆ కాసేపూ భగ్గుమన్న ప్రాణానికి సేదతీరేలాగా తనూ వున్నానన్నట్లుగా వొక చిన్న గాలికెరటం. సన్నగా వొడివొడిగా వానజల్లు....కమ్మని వాసన వొకటి భూమినుండి వుబికివస్తూ దిక్కుల నలముకుంటున్నది. సూర్యుడుకూడా పశ్చిమంలోకి జారుకుంటున్నాడు ఎరుపూ, నీలం కలిగిన ద్విశ్చక్రం. భూదేవి తొడిగిన పచ్చని పంటచీరకు అంచుకడుతున్నది ఎక్కడినుండో గాలిలో నుండి తేలివస్తున్న పాట ఒకటి....ప్రక్కన పిల్లి పెసళ్ళ గుబుళ్ళ మధ్యగా తెలియని చప్పుళ్ళు కొన్ని....పంటచేను మధ్యగా రెండురోజుల క్రిందటి వరకూ కళ కళ లాడుతూ కన్పించిన గడ్డివాము వున్నచోట పేరుకున్న బూడిద రాసి హృద యాన్ని రంపపుకోత పెడుతున్నది. నేను నా ప్రత్యర్థులకు చేసిన అన్యాయ మేమిటో నాకు తెలియటంలేదు ఎగ్రికల్చరల్ బి. యస్సీ. పాసై ఎవరెంత చెప్పినా ఉద్యోగానికి వెళ్ళక సొంతవూళ్ళోనేవున్న నలభై ఎకరాలూ వ్యవ సాయం ప్రారంభించాను. జపాను వరిసాగు ప్రయోగాత్మకంగా చేసి లాభం చూపించాను. క్రిందటి ఎలక్షన్లలో కుర్రవాళ్ళ పోరుపడలేక పోటీచేసి ప్రెసిడెంటుగా ఎన్నికయ్యాను. అంతవరకు ప్రెసిడెంటుగా వుంటున్న మునసబు తమ్ముడు ఆ సంవత్సరం పోటీచేయలేదు. వారూ వీరూ 'ఎందుకు చెయ్యలేదయ్యా' అని అడిగితే 'ఆ కుర్రవాళ్ళంతా వుత్సాహం చూపిస్తుంటే పానకంలో పుడకల్లా మనమెందుకయ్యా అక్కడ?' అన్నాడట.

నేను మనస్ఫూర్తిగా మునసబు ఔదార్యాన్ని బహిరంగంగా శ్లాఘిం చాను. ఎలక్షను అయిపోయింతర్వాత జరిగిన పబ్లిక్‌మీటింగులో మున్సబు నన్ను కౌగలించుకొని 'ఇటువంటి చిన్నవాళ్ళ మూలంగానే పెద్దపల్లె జర గాలి' అన్నాడు. ఇదంతా నాకు నిన్న మొన్న జరిగినట్లే వుంది. ఈ అయి

దేశాల్లో వూళ్ళో సాంద్ర వ్యవసాయ పథకం అమలులోకి వచ్చింది. రైతులకు అప్పులిచ్చే సంఘాన్నొకదాన్ని మావూళ్ళో స్థాపింపచేశాను. ఎవరికి కావలసిన ఎరువులు వాళ్ళకి ఎట్టి ఆటంకమూ లేకుండా న్యాయమైన ధరలకే అందరికి లభించే సౌకర్యం కలుగజేశాను. నామట్టుకు నాకు ఈ పనులు చేస్తున్నప్పుడు అనంతమైన సంతృప్తి లభించేది. మా ఆవిడకు మాత్రం ఇవేవీ అంతగా రుచించేవికావు.

పట్నంలో ఓ యిల్లు కొనుక్కుని, కాలు క్రిందపెట్టనవసరం లేకుండా ఒక కారు సంపాయించుకుని, సిల్కు చీరె నలగకుండా, తలలోని మల్లెలు వాడకుండా కాలం గడపాలి' అన్నది దానికల.

మరి ఆ కలకూ, నేను బ్రతుకు గడుపుతున్న తీరుకు హస్తిమశకాంతరం తేడావుంది కదా! అందుచేత చీటికి, మాటికి చిన్న చిన్న కలతలు ఇంట్లో రాక తప్పేవికావు. ఒకటి, రెండు రోజులు గడిచినా తరువాత మా పెద్దవాడు సుందరమో, చిన్నదిసత్యకిరో, దేవుళ్ళఅడ్డుపడి మా మధ్య రాజీకి కారణాలయ్యేవారు. ఇంట్లో ఈచిలిపి జగడాలు మనస్తాపానికి కారణమైతే ఊళ్ళోనూ నవ్వుతూ పలకరించే కన్నుల్లో ఎందరు రప్వంత రపతవ నన్నుచూసే కలగడం నాకు మరింత బాధకు కారణమైంది. దీనికితోడు ఎన్ని దోహదక్రియలు చేసినా పంటలుకూడా గత రెండు సంవత్సరాల్లోనూ అంతంతమాత్రంగా వుండటం ఈ స్థితిలో మళ్ళీ మొన్న ఎలక్షన్లు వచ్చాయి. ఈ సారి నన్నెవరూ నిలబడమనలేదు. అలవాటైన ప్రాణాన్నిగనుక 'పోనీ నుంచునిచూద్ధాం' అనిపించింది.

నా కన్నా ముందే మునసబు ఈ సారి ప్రెసిడెంటు పదవికి తన తమ్ముణ్ణి నిలబెట్టాడు ఎన్నిక ఇంకా రెండురోజులకు జరుగుతుందనగా మునసబు తమ్ముడు నా దగ్గరకు ఓ రాత్రిపూట వచ్చి 'చూడు క్రిందటిసారి నువ్వు ప్రెసిడెంటు కావాలనుకొన్నప్పుడు నీకేమైనా నేను అడ్డుపెట్టానా? అందుచేత ఈ సారి నువ్వు పెద్దమనసు చేసుకోవాలి అన్నాడు.

'ఆలోచించి చెప్తాను.'

ఆ మాట వినగానే అతని మొహం ముందు ఎవర్ణమైంది. తర్వాత ఎర్రబారింది. 'అట్లాగే ఆలోచించు అంటూ వెళ్ళిపోయాడు.

తను వరండాదాటి వీధిలోకి అడుగుపెట్టగానే ఇటు లోపలనుండి మా ఆవిడ నా దగ్గరకు వచ్చింది. అంతా విన్నట్టుంది వస్తూనే 'చూడండి వాళ్ళూ వీళ్ళూ చెప్పారని మీరు పోటీచెయ్యటం మానేసేరు. అట్లా అనుకుంటే మొదట్లోనే దిగకుండా వుండవలసింది. ఇప్పుడు మానేశారంటే మీ సంగతేమో గాని మా నాన్నగారు మాత్రం వాళ్ళ వూళ్ళో తలెత్తుకు తిరగలేడు. ఫలానా వారి అల్లుడు ప్రత్యర్థులకు భయపడి పోటీ మానేశాడంటే ఎంత చిన్నతనమండీ' అన్నది తాంబూలం నా కందిస్తూ.

మామగారి పరువుకోసం కాకపోయినా నా ప్రజల్లో నాకు వున్న నమ్మకం కారణంగా మొన్నకూడా పోటీచేశాను. ఫలితంగా ఓడిపోవటమే కాదు నిక్షేపంలాంటి పరికుప్ప కూడా తగలబడిపోయింది. ఇంట్లోపోరు, బయట అవమానం జరిగిందంతా తల్చుకుంటు పొలంనుండి ఇంటికి తిరిగి వస్తున్నాను. వాడదాటి, చెరువుదాటి రచ్చబండ పక్కనున్న మర్రిచెట్టు సమీపించాను.

రాజుకన్నా మొండివాడు బలవంతుడు మరి లోగిట్లోకి వచ్చాను అక్కడ పాలేరు నిలబడి వున్నాడు వాడిని చూడగానే ప్రాణం చచ్చిపోయినట్లయింది అయినా కూడగట్టుకుని 'ఏమిట్రా ఏమిటి సంగతి' అని అడిగాను.

'ఏముంది బాబూ! తూర్పుసేలో సంగలగాబ దిట్టంగా మొల్చిపోనాయి. ఆ పని ముంగాల సూడాల మీరు. దానికన్నా ముందు మరో పనిగూడా' అని వాడు నసిగాడు.

'ఏమిట్రా అది!'

'కరణంగోరి జీతగాళ్ళు మనగట్టుకారు బాబయ్యా! అడ్డమొచ్చినోణ్ని నరుకుతామని బీరాలుపోతుండారు. ఆళ్ళ పొగరు అణచ నేను అవును, కాదు అనలేదు.

వైరం వైరాన్ని పెంచుతుంది, రక్తం రక్తాన్ని చూస్తుంది. అనుమానం అనుమానఫలాన్ని పండిస్తుంది. జరుగుతున్న అన్యాయాలన్నిటికి మునసబు చెయ్యివెనకాల ఉన్నదేమోనన్న భయం రాసురాను బలమౌ

తున్నది. రాజ్యలక్ష్మిని సముదాయించి పాలేరుకు ధైర్యంచెప్ప దుష్టులను శిక్షించేశక్తి నాకులేదు అంతా అగమ్యగోచరంగా ఉంది. మనసులో కోటి దిగుళ్ళు. త్రాచుపాము లాగా పగ అసమర్థుణ్ణి అవుతున్నానేమోనని ఆవేదనా....

'నాన్నాలూ!' నాలుగోవాడు శివం ఇప్పుడిప్పుడే తప్పటడుగులేస్తున్నాడు. వచ్చీరాని ముద్దుమాటను పాపపుణ్యాలకు చీకటి వెలుగులకు భేదం తెలియని వయస్సు వీడొక్కడే నాకు కాస్త మనశ్శాంతిని కలిగిస్తున్నది. ఎన్నడో చనిపోయిన నా తలిదండ్రులు జ్ఞాపకానికి వస్తున్నారు. వీణ్ని చూస్తున్నకొద్ది. మెల్లగా వాణ్ని చంకనెత్తుకుని వీధిలోకి వచ్చాను. అంతా చీకటి చీకటి.... మనసులోనూ, బయటా అంతా చీకటి. ఇంట్లో రాజ్యలక్ష్మి అంటున్న మాటలు యముని మహిషపు లోహఘంటల జీవ నాడులను స్పృశిస్తున్నాయి. ఆ మాటలకు సమాధానం చెప్పలేక చెప్పకూడదని ఆ మాటలు వినరాని ప్రదేశంలో కొంతసేపు గడుపుదామని మరికొంత దూరం ముందుకు వెళ్ళాను అంతా చీకటే ఉండి ఉండి సన్నని తుప్పర కూడా ప్రారంభించింది. చిన్నవాడు తన మనసులో మెదిలే యక్షప్రశ్నలకు నన్ను సమాధానము చెప్పమంటున్నాడు. ఇంతలో.... హఠాత్తుగా 'అయ్యో అదేమిటి?' లాంతర్లు పుచ్చుకొని అందరు అటువైపుగా పరుగెత్తుకు పోతున్నారు, ఆత్రుత.... పరుగులు ఏమిటో ఆ ప్రమాదము ఎవరికో.

'లక్ష్మయ్యా, రామయ్యా, మహేంద్రం, కోటప్ప, నరసింహులు ఉండండి ఒక్కక్షణం ఒకక్షణం ఏమిటి ఏమైంది? ఎవరికి ప్రమాదం' పరుగెత్తుతూన్న మహేంద్రం ఒక్క ఫర్లాంగు వెళ్ళి ఆగాడు. ఆయాసంతో బిగ్గరగా ఒగరుస్తూ 'వీరాం ఉరి పోసుకొంది' అని ఆగకుండా పరుగెత్తుకొని వెళ్ళిపోయాడు. 'అయ్యో! వీరాం ఉరిపోసుకుందా! భగవాన్? ఏమిటీ అన్యాయం?' ఒక అరగంటక్రితం అది నా దగ్గరకు వచ్చింది. ఏమిటో చెప్పబోయింది. కాని రాజ్యలక్ష్మి వేసిన అభాండానికి, ఊరిలోని కాకుల గోలకు తలఎత్తుకోలేక తిరిగి వెళ్ళిపోయింది. ఏమిటో వెళ్ళి ఆ విషయం విచారిద్దామనుకొన్నాను. ఎందుకో వీరాం అంటే జాలి కలుగుతుంది. మనస్సులో వెర్రిబాగులది దానిదంతా ఒక విచిత్ర ప్రకృతి, ఎప్పుడు నవ్వుతూ అందర్నీ నవ్విస్తూ ఈ జీవితం ఆనందించటానికే కాని బాధపడటానికికాదని

ఆ జగద్రహస్య సిద్ధాంతాన్ని బ్రతికి వున్నంత కాలము తన ప్రవర్తనలో చూపించింది. కాని దాని కలుపుగోలుతనాన్ని చూచి అందరూ అపోహ పడ్డారు. చివరిసారిగా ఆ అభాగ్యురాలిని చూదామని వెళ్ళాను. ఇంతకాలం మా పల్లెకు కళగా ఉన్నది. ఇహముందు మా పల్లెలో అటువంటి మనుషులకు స్థానం లేదనిపిస్తున్నది రాజ్యలక్ష్మి నా కళ్ళల్లో నిల్చి నన్ను బెదిరిస్తూనే ఉన్నది. తర్జని నా వైపు చూపిస్తూనే ఉన్నది అయినా అట్లాగే వీరాం ఇల్లు సమీపించాను. 'అయ్యో! అయ్యో! ఏమిటీదృశ్యం?' అందరూ పోగైనారు అందరు మాట్లాడుతున్నారు. కన్నులు పలుకరించుకుంటున్నాయి, కన్నులు వెక్కిరించుకొంటున్నాయి. దానిచుట్టూ పదిమంది చేరారు. ఉత్తప్పుడు దాని వైపు చూడటానికే సిగ్గుపడ్డ కొందరు అప్పుడు ఆ సమయంలో దాన్ని నఖశిఖపర్యంతం చూస్తున్నారు, ఆనందిస్తున్నారు. వీరాం తల్లి బుడిగి పిచ్చిదానిలా శోకాలు పెడుతున్నది, జుట్టు రేగిపోయి కళ్ళు లోపలికి పీక్కుపోయి అదీ ఒక శవంలా ఉన్నది శోకాలు పెడుతూ తిడుతూనే ఉన్నది.

పంచాయతీ దీపం క్రీనీడలో రచ్చబండమీద సమావేశమైన పెద్ద మనుష్యుల తెల్లచొక్కాలు కనిపిస్తున్నాయి కాని వాళ్ళమొహాలు తెలియడం లేదు.

'ఏం చౌదరయ్యా? ఎలక్షన్లు అయిన తర్వాత ఎక్కడా దర్శనాల్లేవు ఏమిటీ కథ' మునసబు గొంతుని గుర్తుపట్టాను. చచ్చిన పాముని కర్రతో కొట్టడం అతని సరదా కాబోలు ఆ సరదాని నేనెందుకు కాదనాలి? పక్కనున్న మరెవరో అంటున్నారు. ఈ మధ్య మన బీయస్సీవారు కొత్త చాకలిదాన్ని పట్టుకున్నారయ్యా!'

'అదేమిటి?' బుడిగి ముసలిదయి పోయిందని దాని కూతుర్లేమో, వీరాం అది పోతున్నది, వీరింటికిప్పుడు గుడ్డలు వుతకటానికని.' ఈ మాట అంటున్న కీచుగొంతును గుర్తుపట్టాడు కష్టంగా ఉన్నది.

'మంచిదే? మన చౌదరయ్యగారు ఇహదాన్ని సంస్కరిస్తారు రామరామ చివరకు ఇహ దానితోనా సాపత్యం.'

'ఏమయ్యోయ్! దానికేం మంచి ఒడ్డు పొడుగు. సినిమాస్టార్‌లాగా వుంటుంది' ఆ మాటలకు మౌనంకన్నా మరో సమాధానం అనవసరం. ముందుకు అడుగువేస్తే వెనక నవ్వులు వెయ్యిదయ్యాలు ఒక పెట్టున మొరిగినట్లు అంతా అన్యాయం. ఈ ప్రపంచమంతా అన్యాయం అసూయలతో కుళ్ళిపోయింది. బ్రతికేవాడ్ని బ్రతకనివ్వదు. తెల్లని మొహాలకు రంగులు పులుముతుంది అదుగో ఫలానచోట రంగుపున్నది అని మళ్ళీ ఎగతాళి చేస్తుంది. కరణంగారితో గదిదాకా వచ్చాను.

వారి పెద్దబ్బాయి వాకిట్లో కూర్చొని నన్ను చూశాడు, సన్నగా దగ్గాడు. రమ్మని సైగచేశాడు 'ఏమిటయ్యా! ఏమిటీ ఘోరం మా వాళ్ళను ఈ ఊళ్ళో వుంచదల్చుకోలేదా ఏమిట్? పాపం! పెద్దమనిషి నోరూ వాయీ లేనివాడు ఏదో అవసరం ఉండి ఇల్లు అమ్ముకొని పోదామని వస్తే రహస్యంగా బేరంపెట్టి ఆయన్ని ఇరకాటంలోపెట్టి ఆ స్థలం నువ్వు కొట్టేస్తావా! కావలసినవాడు మా బంధువుగదా అడిగాడు. ఆ స్థలం మా స్థలంలోగదా కలిసేది. దేవుడు మెచ్చాలి మనం చేసే పనులని ఎన్ని మేడలుగట్టి ఎట్లా బాగుపడతావో చూస్తాగా.'

ప్రవాహంలాగా అన్నాడు ఈ మాటలు, అని, ఇహ అక్కడ నుంచోకుండా లోపలికి వెళ్ళాడు.

'ఏమయ్యా! నే.... నే' ఏదో చెప్పబోతున్నాను. కానీ వినేవాళ్ళేవరు తలుపులు రెండు మూసుకున్నాయి. ఇంటివైపు నడిచాను. ఇల్లంతా నిశ్శబ్దంగావున్నాది. దేవుడి పెళ్ళికి గుళ్ళోకి వెళ్ళారులా ఉంది. దేవుడి గాలిగోపురం అప్పుడే పొడుస్తున్న వెన్నెట్లో తెల్లగా కనిపిస్తున్నది. బాజాలు భజంత్రీలూ అన్నీ వినిపిస్తున్నాయి. తోటి మానవుణ్ని అర్ధంచేసుకోలేనివారు భగవంతుని శఠగోపం పెడుతున్నారు. ఇంతలో వాకిట్లోనుంచి ఒక నీడ లోపలికి అడుగుపెట్టింది. సన్నగా తీగలా ఉన్నది.

నల్లగా అందంగా ఉన్నది. పొడుగ్గా బుడిగి కూతుర్లా పున్నది.

'ఏమిటే ఎందుకొచ్చావ్? అది జవాబు చెప్పలేదు. మెల్లిగా ఏడుస్తున్నది. ఏం చెయ్యాలో నాకు తోచలేదు. మెల్లిగా లేచి దానిదగ్గరకు వెళ్ళాను. 'చెప్పు భయంలేదు అన్నాను.

అది ఏదో చెప్పబోయింది విశ్వ ప్రయత్నం చేసి కళ్ళనిండా నీళ్ళతో బాబుగారూ!' అంటూ నా కాళ్ళమీద పడ్డది. ఇంట్లో జనమంతా మా ఆవిడ నన్ను చూసినా, చూడనట్టే నేననేవాణ్ని ఒకణ్ని లేనట్లే దాన్ని ఏమీ ప్రశ్నించకుండా శాపాదపి, శరాదపి మాట్లాడటం, మొదలు పెట్టింది 'దిక్కుమాలినదానా, సిగ్గు శరంలేదూ మీ అమ్మ ప్రభుత్వం పోయింది ఇప్పుడు నువ్వు మొదలు పెట్టావు. దాపుంది వ్యాపారం మునసబు భార్య నాకు చెప్పనే చెప్పింది. అసూయతో చెప్పిందనుకున్నాను గాని ఇంత పచ్చకలి అనుకోలేదు. పుండవే పుండు నీ పని చెప్తాను. 'లక్ష్మి, లక్ష్మి' పుండు నే చెప్పేది విను. రాజ్యలక్ష్మి ధూర్తనాన్ని ఆపటానికి ప్రయత్నం చేస్తున్నాను. నసుదాయిస్తూనే పీరాంవేపు చూశాను. అది అక్కడ లేదు. తప్పు వొప్పుకుని వెళ్ళిపోయింది. పిచ్చిది రాజ్యలక్ష్మి కోపంతో నిలువెల్లా కదలిపోతున్నది. ఇదీపరస అయినవాళ్ళకుబుద్ధిలేదు. మగవాడుట మగవాడు'

రాజ్యలక్ష్మితో మాటల్లో నేను జయించలేనని నాకు తెలుసు.

'వాడి జిమ్మడ. వాడిచేతులు కాలిపోను, వాడివంశం నాసనమైపోను. నా చిన్నికి వాడెక్కడ దాపురించాడంటా. ఇంకా ఏవేవో 'నాగరికులు వినరాని మాటలు, ఆపున్నభావాన్ని అనుసరించే భాషకూడా. నాకేమి తెలియటం లేదు. పక్కనున్న మహేంద్రాన్ని అడిగాను' ఏమిటని?' వాడు నావైపే అర్థం గానంతగా చూశాడు. 'ఈ విషయం తెలియని వాళ్ళున్నారా?' అన్నట్లుగా చెప్పమని దాదాపు ప్రాధేయపడ్డాను.' ఆ ఏమీలేదుబాబూ! కరణం గారి పెద్దబ్బాయి దీన్ని పట్టామీద పట్టుకున్నాడట. ఆయనంటే దేనికి రోత, సరి. కొంతసేపు పెనుగులాడిం తర్వాత దీన్ని బలవంతంచేసి....

'వద్దు వద్దూ! తెలిసింది చాలు పెద్దగా పిచ్చిపట్టినవాడిలాగ అరిచాను అందరూ నావైపు తెల్లబోతూచూశారు. ఆ మాతృశోకం మళ్ళీ ఆకాశానికి అంటింది. కరణంగారి వంశం నిర్వాంశం కావాలని తిట్టిపోస్తున్నది. నేను ఆదృశ్యం చూడలేక తిరిగి యింటిమొఖం పట్టాను. నా మనస్సులో

మళ్ళీ ఆలోచనలు ముసురుకుంటున్నాయి. ఆ చిన్నది రక్షణకోసమని నాదగ్గరకు వచ్చింది. ఇంతలో నెత్తినపడ్డ మరో అపవాదాన్ని చూసి దిగ్భ్రాంతిపడి వెళ్ళిపోయింది. దానిచావుకు నేనుకూడా కొంత బాధ్యుడనా? పిసుకులు పెద్దవైనాయి వాతావరణం భీభత్సంగాతయారవుతోంది. ఉండిఉండిగాలిరొద. దానికులస్తులే కొందరు శవాన్ని క్రిందకు దింపి మిగిలిన పనులకు సిద్ధమౌతున్నారు. ఇంకా అక్కడ వుండలేక పిల్లవాడిని తీసుకుని ఇంటికి తిరిగి వచ్చాను. ఇంట్లో అడుగుపెట్టేసరికి రాజ్యలక్ష్మి నవ్వుతూ ఎదురువచ్చి పిల్లవాడ్ని తను తీసుకొంటూ ఎక్కడకు వెళ్ళారండి?' అన్నది గోముగా. మొదట్లో సమాధానం చెప్పకూడదనుకున్నాను. అయినా జరిగింది చెప్పకుండా ఉండలేక 'బుడిగి కూతురు వీరాం, ఉరిపోసుకుంది అన్నాను బాధగా.

'చనిపోయిందా? పీడా వదిలింది' అన్నది నవ్వుతూనే. అవునుమరి రాజ్యలక్ష్మికూడా భారతదేశంలోవున్న అసంఖ్యాకమైన మధ్యతరగతి ఆడవాళ్ళలో ఒకతె. అంతకన్నా ఏం అనగలదు పాపం !

శ్రీ సీతారామాంజనేయ ప్రెస్, ఏలూరు.